'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

కంఠేశ్వర్, ఆగస్టు 18 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేస్తే, పరిష్కరించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు.

రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

కంఠేశ్వర్, ఆగస్టు 18 : జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోదరభావానికి ప్రతీక అయిన రక్షాబంధన్‌ను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. సోదరీమణులకు ఏ ఆపదరాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని గుర్తుచేశారు. ఈ వేడుక భారతీయ సంస్కృతీ సంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతుందని, రాఖీపౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయతను మరింత పెంపొందించాలని ఆకాక్షించారు.

శ్మశానవాటికలో బోరుమోటరు ఏర్పాటు

కోటగిరి, ఆగస్టు 18: మండలకేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో ఉన్న శ్మశానవాటికలో నీటి సౌకర్యం కోసం బోరు మోటరును మాజీ ఎంపీపీ వల్లెపల్లి సునీతా శ్రీనివాసరావు ఆదివారం ఏర్పాటు చేయించారు. దీంతో ఆమెకు మీదిగల్లీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తేళ్ల రవికుమార్, మామడి శ్రీనివాస్, చిన్న అరవింద్, ఏముల నవీన్, రాజు, శ్యాంసుందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

22, 23, 24వ తేదీల్లో సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు

ఖలీల్‌వాడి, ఆగస్టు 18 : ఈనెల 22, 23, 24వ తేదీల్లో సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు హన్మకొండలో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విధానాలు, దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రాజన్న, రాజిరెడ్డి, భాను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు బడా రాం మందిర్, ఆర్యసమాజ్‌లో రాఖీ పండుగ

సుభాష్‌నగర్, ఆగస్టు 18 : జిల్లా కేంద్రంలోని బడా రాంమందిరంలో సామూహిక యజ్ఞోపవితధారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యసమాజంలో శ్రావణి వేద సప్తాహ యజ్ఞం, సామూహిక యజ్ఞోపవితధారణ కార్యక్రమాలను ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆర్యసమాజం అధ్యక్షుడు కరిపె సూర్యప్రకాశ్ ఆర్యా తెలిపారు. రైల్వేస్టేషన్ రోడ్ గీతాభవనంలో సాయంత్రం 6.30 నుంచి 7.30 వరకు గీతాయజ్ఞాన్ని నిర్వహించనున్నట్లు అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి అధ్యక్షుడు ఎంఎస్ నర్సింహాచారి తెలిపారు.

నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న సంస్థ సభ్యులు

నవీపేట, ఆగస్టు 18: మండల కేంద్రంలోని లింగం గుట్టకు చెందిన నిరుపేద ముత్యమ్మ అంత్యక్రియలకు మీ కోసం మేము సేవా సంస్థ సభ్యులు రూ.8వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన యువకులు రూ. 6వేల ఆర్థిక సాయం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మహిపాల్, మోహన్, రాజు, శ్రావన్, కృష్ణ, పుణీత్, వినిత్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

ఇందిరమ్మ కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్డు

మాక్లూర్, ఆగస్టు18: మండలంలోని అమ్రాద్ ఇందిరమ్మ కాలనీలో రోడ్డు అధ్వానంగా మారింది. చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. 30 ఏండ్ల క్రితం ఏర్పడిన కాలనీలో ఇప్పటి వరకూ సీసీ, రోడ్లు కూడా వేయలేదు. వేయక పోవ డం సిగ్గుచేటని ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాదర్ అన్నారు. కాలనీ వాసులతో ఆయన అందోళన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా లేక పోవడంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఏజీపీగా భీమ్‌గల్ వాసి

శాలిని

భీమ్‌గల్,ఆగస్టు 18: పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ గాడి రాజేశ్వర్ కూతురు షాలిని శశిధర్‌ను ప్రభుత్వ ఏజీపిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. శాలిని ఎంబీఏ పూర్తి చేసి ఎల్ఎల్ఎంను ఉస్మానియ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. పదేండ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 100/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



వినాయక్‌నగర్‌లో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు ధన్‌పాల్, సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, వీజీగౌడ్, మేయర్ నీతూకిరణ్

తొర్తిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న స్థానిక గౌడ సంఘ సభ్యులు

బోధన్ కల్లుడిపోలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 18 : తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా గౌడకులస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న పాపాన్నగౌడ్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు,అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ,రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నగర మేయర్ నీతూకిరణ్ అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జిల్లాకేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటగిరి, చందూర్, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, రుద్రూర్‌లో గౌడ సంఘం నాయకులు ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు.

బోధన్ పట్టణంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కల్లు డిపోలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీసీఎస్ అధ్యక్షుడు పి.గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై, బోధన్ ప్రాంతంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో, మోర్తాడ్‌లో ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో సర్వాయిపాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్‌లో గౌడసంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో సర్ధార్ పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గౌడ సంఘంలో నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో రాజాగౌడ్ హాజయ్యారు. మాక్లూర్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి నిర్వహించారు. ఏర్గట్ల మండలం తొర్తిలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నవీపేటలో గౌడ సంఘంలో ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి నిర్వహించారు.

పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ..

సిరికొండ/ ఇందల్వాయి, ఆగస్టు 18 : సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందల్వాయి మండలంలోని గన్నారం వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాళులర్పించారు.

సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

కంఠేశ్వర్, ఆగస్టు 18 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆదివారం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఒక సాధారణ వ్యక్తి.. పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేయడం ప్రతిఒక్కరికీ ఆదర్శమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. మొఘల్ రాజులను ఎదురించి గోల్కొండ కోటను సైతం పాలించారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీతవృత్తి దారులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కోటగిరిలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

చందూర్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు

జక్రాన్‌పల్లిలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

మాక్లూర్‌లో ..

సాలూర గ్రామంలో ..

జాగిర్యాల్‌లో..

ఉప్లూర్‌లో..

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

- త్రీ టౌన్ పరిధిలో పోలీసుల అవగాహన

అవగాహన కల్పిస్తున్న త్రీటౌన్ పోలీసులు

వినాయక్‌నగర్/ చందూర్/ డిచ్‌పల్లి, ఆగస్టు 18 : ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ నిబంధనలు ఈ నెల 15వ నుంచి అమలులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. దీనిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లాకేంద్రంలోని మూడో టౌన్ పరిధిలోని గౌతంనగర్‌లో ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి సూచనలతో నగర సీఐ నరహరి పర్యవేక్షణలో ఎస్సై నర్సయ్య, సిబ్బందితో హెల్మెట్ ధారణపై ఆదివారం అవగాహన కల్పించారు. నాల్గో టౌన్ ఎస్సై శ్రీకాంత్, రెండోటౌన్ ఎస్సై యాసిర్ అర్ఫాత్ ఆధ్వర్యంలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో హెల్మెట్ల ధారణపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంపై కలిగే అనర్థాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడంతోపాటు సుమారు రూ. 20 వేల వరకు జరిమానా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది షౌకత్ అలీ, రఘు, నర్సింహులు, కార్పొరేటర్ రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్ మండలకేంద్రంలో సీఐ జయేశ్, ఎస్సై కృష్ణకుమార్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండలం కోరట్‌పల్లిలో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బోధన్ రూరల్/ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 18: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని బోధన్ రూరల్ సీఐ నరేశ్ అన్నారు. ఆదివారం రాత్రి బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో బోధన్ రూరల్ పోలీసులు రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, ప్రజలు జాగ్రతగా ఉండాలని సూచించారు. ఆయన వెంట బోధన్ రూరల్ ఎస్సై రాజశేఖర్, గ్రామ పెద్దలు ఉన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు, వాహనదారులకు ప్రమాదాల నివారణపై ఎస్సై అంజమ్మ అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. పాటించని వారికి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

భీమన్న ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన

పల్లకీ సేవ నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

ఏర్గట్ల, ఆగస్టు 18: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ సభ్యులు ఆదివారం భీమన్న స్వామి విగ్రహాలతో పల్లకీ సేవ నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదానం చేశారు.

సిరికొండలో నిరసన తెలుపుతున్న ట్రైనీ వైద్యులు, నాయకులు

'కోల్‌కతా' ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

కోటగిరి/ సిరికొండ/శక్కర్‌నగర్/మోర్తాడ్, ఆగస్టు 18 : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల్లో ఆదివారం నిరసనలు తెలిపారు. కోటగిరి మండల కేంద్రంలో సంజీవని దవాఖాన డాక్టర్ ఇంతియాజ్ బేగ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ప్లకార్డులతో దవాఖాన నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైద్యులకు రక్షణ, భద్రత కరువైందని అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ట్రైనీ వైద్యులు, నాయకులు రాస్తారోకో నిర్వహించి, దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, జమున, మానస, లత, లతిక, లక్ష్మి, ప్రమీల, స్వరూప, తస్లీన్‌బేగం, ప్రేమ్‌కుమార్, రుషివర్ధన్, బిట్టు, దామోదర్, బాబన్న, సాయారెడ్డి, లింబాద్రి, కిశోర్, ఎర్రన్న, రాజన్న పాల్గొన్నారు. కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడి, హత్య ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బోధన్‌లో ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిందితులు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్‌పై లైంగికదాడికి పాల్పడి హత్య చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు అరుణ, యాదమ్మ, గంగామణి, లక్ష్మి, మనెమ్మ, సావిత్రి, మౌనిక, పడాల శంకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు. జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడి, హత్య ఘటనలో నిందితులను శిక్షించాలని ప్రగతిశీల మహిళాసంఘం మోర్తాడ్ మండల అధ్యక్షురాలు జమున డిమాండ్ చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలో విలేకరుల ఆమె మాట్లాడారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్రవీడి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో సత్తెక్క, అశోక్, కిషన్ పాల్గొన్నారు.

నిందితుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీవోడబ్ల్యూ నాయకులు

కమ్యూనిటీ భవనం పనులకు భూమిపూజ

సాటాపూర్‌లో భూమిపూజ చేస్తున్న లచ్చేవార్ నితిన్

రెంజల్, ఆగస్టు 18: మండలంలోని సాటాపూర్ గ్రామంలో లచ్చే వార్ నితిన్ ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం పనులకు ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. రూ.7లక్షల 50వేలతో భవనం నిర్మాణం చేపడుతామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండలాధ్యక్షుడు లచ్చేవార్ నితిన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగభూషణంరెడ్డి, సాయిరెడ్డి, సాయిబాబా గౌడ్, చందయ్య, కార్తీక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలోని ఆగ్రాలో మిడ్ ఇయర్ నేషనల్ కాన్ఫరెన్స్-2024ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకేంద్రానికి చెందిన సైకియాట్రిక్ డాక్టర్ విశాల్.. డాక్టర్ ధనుంజయ్ చౌదరి, డాక్టర్ గణేశ్‌శంకర్‌తో కలిసి అధ్యక్షత వహించారు. కన్సల్టేషన్ లియాయ్‌సన్ సైకియాట్రి ఫోకస్ ఆన్ మ్యాపింగ్ టెర్రిటరీస్ అండ్ అప్ స్కిల్లింగ్ అంశంపై డాక్టర్ విశాల్ ప్రసంగించారు.

– ఖలీల్‌వాడి, ఆగస్టు 18

అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక 'రక్షాబంధన్'

- రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

బాజిరెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న బ్రహ్మకుమారీలు

ధర్పల్లి, ఆగస్టు 18 : అన్నాచెల్లెళ్ల అనురాగం, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ పండుగ అని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలకేంద్రంలోని బ్రహ్మకుమారీ ఆశ్రమానికి ఆదివారం వచ్చిన బాజిరెడ్డి గోవర్ధన్‌తోపాటు ధర్పలి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌కు బ్రహ్మకుమారులు రాఖీ కట్టారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తున్న బ్రహ్మకుమారీలను వారు అభినందించారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డికి రాఖీ కట్టారు.

'ఫోన్ పోతే ఠాణాలో ఫిర్యాదు చేయండి'

వినాయక్‌నగర్, ఆగస్టు 18 : మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వారు వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని నగర సీఐ భుక్యా నరహరి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు www.ceir.gov.in పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకుంటే, ఫోన్‌ను ట్రేస్ చేసుకొని, గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే మెస్సేజ్‌లు, లింకులను ఓపెన్ చేయవద్దని, బ్యాంకు, ఏటీఎం పిన్ ఎవరికీ చెప్పవద్దని, గుర్తుతెలియని వ్యక్తులకు ఆన్‌లైన్‌లో డబ్బులు పంపి మోసపోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

వినాయక్‌నగర్, ఆగస్టు 18 : జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష సైతం పడుతుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. ముగ్గురికి గాయాలు

నవీపేట, ఆగస్టు 18: మండలంలోని అబ్బాపూర్(ఎం) వద్ద బాసర రోడ్డుపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ పట్టాణానికి చెందిన ఓ కుటుంబానికి చెందిన ఎడుగురు బాసర జ్ఞాన సరస్వతీ ఆలయానికి కారులో బయల్దేరారు. అబ్బాపూర్ సమీపంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. కారులోని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు జిల్లా కేంద్రంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు.

వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ

వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు18: పట్టణంలోని రెండో వార్డులో వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మునిపల్ చైర్‌పర్సన్ లావణ్య, కౌన్సిలర్ సంగీత, వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాఖీ పండుగ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో రాఖీల ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేశారు. అక్కాచెల్లెళ్లు తమ అన్నాదమ్ముళ్ల కోసం రాఖీలు కొనేందుకు పోటీ పడ్డారు. దీంతో నగరంలో సందడి నెలకొన్నది.

– సుభాష్‌నగర్, ఆగస్టు 18

అటవీభూమి ఆక్రమణపై విచారణ

విచారణ చేపడుతున్న అటవీశాఖ అధికారులు

సిరికొండ, ఆగస్టు 18 : మండలంలోని రావుట్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో కంపార్ట్‌మెంట్ నంబర్ 397 అటవీభూమి అక్రమంగా చదును చేస్తున్నారన్న సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు ఆదివారం విచారణ చేపట్టారు. నిర్మల్